అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 178 | 24-09-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



### ఎన్నికల కమిషన్‌లో విభేదాలపై

## దుమారం.. ఖండించిన ఈసీ

కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)లో విభేదాలు తలెత్తాయన్న వార్తలు దుమారం రేపుతున్న నేపథ్యంలో.. ఎన్నికల సంఘం వర్గాలు స్పందించాయి. ఆ ఆరోపణల్ని ఖండిస్తూ.. ఎన్నికల కమిషనర్ల మధ్య ఎలాంటి అధికారిక విభేదాలూ లేవని తెలిపాయి. కమిషనర్లు చేసిన కొన్ని పరిశీలనలను మాత్రమే అధికారులు పరిశీలించారని పేర్కొన్నాయి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా ఈసీలు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభిప్రాయాలతోనే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నట్టు వెల్లడించాయి. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(సర్) సహా అన్ని నిర్ణయాలూ ముగ్గురు కమిషనర్ల ఆమోదంతో, ఏకాభిప్రాయంతోనే జరిగాయని స్పష్టం చేశాయి.

2



### హానికర ఉత్పత్తుల ప్రచారంపై

## రాష్ట్రపతి ముర్ము కీలక వ్యాఖ్యలు

సినీ నటులు తమకున్న ప్రజాదరణను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తులను ప్రచారం చేసే ముందు వారు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని సూచించారామె. అయితే.. ముర్ము వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో చర్చలు జోరందుకున్నాయి. హానికరమన్న ప్రాడక్ట్స్‌ను ప్రచారం చేయొద్దని చెబుతున్నప్పుడు.. వాటి తయారీ, విక్రయాలపై ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కాగా.. నిన్న(మంగళవారం) 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్రపతి ముర్ము సినీ ప్రముఖులను ఉద్దేశించి మాట్లాడారు.

2



2

### పీఓకేలో మారణహోమంపై

## దర్యాప్తు జరగాలి..

పీఓకేలో సామాన్య పౌరుల్ని పాక్ దళాలు అన్యాయంగా పొట్టన పెట్టుకుంటున్నాయని ఓ కశ్మీరీ యువతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మారణహోమంపై స్వతంత్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద బాధితుల కోసం పనిచేసే ఏటీవీకే సంస్థ తరఫున తస్లీమా అఖ్తర్ జెనీవాలోని ఐక్యరాజ్య సమితి మానవహక్కుల మండలి 63వ సమావేశంలో తాజాగా ప్రసంగించారు. తమ కనీస హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న పౌరుల్ని పాక్ దళాలు చంపేస్తున్నాయని మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జాయింట్ ఆవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసనలు జరుగుతున్నాయని తీసుకెళ్లారు.



### ఉద్యోగ సంఘాలతో చర్చలు సఫలం..

# రెండు డీఏలకు సర్కార్ ఓకే



**హైదరాబాద్,**

తెలంగాణ ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాలు జరిపిన చర్చలు ముగిశాయి. రెండు డీఏలు ఇచ్చేందుకు సర్కార్ అంగీకరించింది. అలాగే నాలుగు నెలల తర్వాత మరో డీఏ ఇచ్చేందుకు ఓకే చెప్పింది. అంతేకాకుండా, ఈ నెలలోనే పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చింది. పీఆర్సీ కమిషన్ గడువును పొడిగించకుండా నివేదిక అందేలా చూడాలని ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. గడువులోపే పీఆర్సీ ప్రకటించాలని కోరాయి. డీఏ, పీఆర్సీ విషయంలో ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు, జేఏసీ నేతలు పాల్గొన్నారు.

**ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది: లచ్చిరెడ్డి**

సమావేశం అనంతరం సచివాలయం మీడియా పాయింట్ వద్ద తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ... సీఎస్ ఆధ్వర్యంలో జాయింట్ స్టాఫ్ కమిటీ మీటింగ్ జరిగిందని తెలిపారు. ఉద్యోగుల నుంచి వస్తున్న ప్రధాన డిమాండ్లతో ఈనెల 6న ఉద్యోగ సంకల్ప సభ నిర్వహించామని తెలిపారు. మొత్తం 68 డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఇందుకు ప్రభుత్వం సానుకులంగా స్పందించిందని.. అన్ని సమస్యల పరిష్కారానికి మార్గం చూపించినట్లు తెలిపారు. తమ డిమాండ్ల విషయంలో చొరవ తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ సంజయ్ జాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటి డీఏ 3.64, రెండో డీఏ 2.74 కు ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. కమిటీ నివేదిక రాగానే పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారని లచ్చిరెడ్డి పేర్కొన్నారు.

**రెండుగా చీలిన ఉద్యోగ సంఘాలు**

ప్రభుత్వంతో చర్చల అనంతరం ఉద్యోగ సంఘాలు చెరో దారిలో వెళ్లాయి. రెండు డీఏలు ఇస్తామన్న సర్కార్ హామీని రెవెన్యూ సంఘం స్వాగతించింది. ఉద్యోగులకు మంచి రోజులు వచ్చాయని భావిస్తోంది. అయితే, రెండు డీఏలకు మాత్రమే ప్రభుత్వం అంగీకరించడం పట్ల టీఎన్‌జీవో, టీజీవో సంఘాలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి.

### కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది..

## రాష్ట్రంలో కరెంట్ పోయింది: కేటీఆర్



2

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రాష్ట్రంలో కరెంట్ పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే కరెంట్ ఉండదని తాము ముందే చెప్పామని ఆయన గుర్తు చేశారు. తాము అప్పుడు చెప్పిందే ప్రస్తుతం జరుగుతోందని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



2

## వికారాబాద్‌లో దారుణం.. చిన్నారులతో అసభ్యంగా ప్రవర్తించిన టీచర్..

## ఎన్నికల సంఘంపై ప్రియాంక, రాహుల్, ఖర్గే ఘాటు వ్యాఖ్యలు

2




### ఈసీ నియామక చట్టంపై

## సుప్రీంలో భిన్న తీర్పులు

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ), ఇతర ఎన్నికల కమిషనర్ల (జుజ) నియామకానికి సంబంధించిన 2023 కొత్త చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భిన్న తీర్పు (రాజూశ్రీత్ ఎవతీఒఅష్) వెలువడింది.

2



## 'ది ప్యారడైజ్' కోసం నాని ప్రత్యేక విజ్ఞప్తి.. సీఎం రేవంత్ స్పందన ఇదే



'ది ప్యారడైజ్' సినిమాకు సంబంధించి నేచరల్ స్టార్ నాని చేసిన ప్రత్యేక విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. అభినందనలు తెలియజేశారు.

# పాలమూరుకు ఉపశమనం..

నీటి విడుదలకు కర్ణాటక గ్రీన్ సిగ్నల్..

అంతర్‌రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బృందం..

కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సమావేశం

మంత్రుల విజ్ఞప్తికి కర్ణాటక సీఎం అంగీకరించారు

నీటి విడుదలలో ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు

సీఎం రేవంత్‌రెడ్డి నిన్న తనకు ఫోన్ చేశారు

అసెంబ్లీలో ఉండటంతో రేవంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడలేకపోయా

కర్ణాటక సీఎం డీకే శివకుమార్

**ఇంటర్నెట్ డెస్క్, అక్షరకలం ప్రతినిధి**

: తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలకు కర్ణాటక సర్కార్ అంగీకారం తెలిపింది. అల్మట్టి నుంచి మూడు టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు. అంతర్‌రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బృందం.. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, మేఘరెడ్డి ఉన్నారు. ఎల్‌నినో పరిస్థితుల సీఎం అంగీకరించారు. నీటి విడుదలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ రాష్ట్ర అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటి విడుదలలో ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి నిన్న తనకు ఫోన్ చేశారని తెలంగాణ ప్రజాప్రతినిధులకు డీకే శివకుమార్ వెల్లడించారు. తాను అసెంబ్లీలో ఉండటంతో రేవంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడలేకపోయానని డీకే వివరించారు. తిరిగి కాల్ చేసి చాలాసేపు మాట్లాడుకున్నామని చెప్పుకొచ్చారు. రెండు రాష్ట్రాలు



నేపథ్యంలో అల్మట్టి నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని ఇప్పటికే మంత్రులు వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీటి ఎద్దడి, పంటల ప్రస్తుత పరిస్థితులు వంటి అంశాలను డీకే శివకుమార్‌కు మంత్రులు వివరించారు. మానవతా దృక్పథంతో పాలమూరు ప్రజలకు సాగు, తాగునీటిని విడుదల చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు కోరారు. మంత్రుల విజ్ఞప్తికి కర్ణాటక సమన్వయంతో పనిచేస్తే రైతుల అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు వెళ్లవచ్చని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా తెలంగాణకు నీటిని విడుదల చేస్తామని కర్ణాటక ఇరిగేషన్ అధికారులు చెప్పారు. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంపై తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికల కమిషన్‌లో విభేదాలపై దుమారం.. ఖండించిన ఈసీ

**ఇంటర్నెట్ డెస్క్:**

కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)లో విభేదాలు తలెత్తాయన్న వార్తలు దుమారం రేపుతున్న నేపథ్యంలో.. ఎన్నికల సంఘం వర్గాలు స్పందించాయి. ఆ ఆరోపణల్ని ఖండిస్తూ.. ఎన్నికల కమిషనర్ల మధ్య ఎలాంటి అధికారిక విభేదాలూ లేవని తెలిపాయి. కమిషనర్లు చేసిన కొన్ని పరిశీలనలను మాత్రమే అధికారులు పరిశీలించారని పేర్కొన్నాయి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా ఈసీలు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభిప్రాయాలతోనే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వెల్లడించాయి. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(సర్) సహా అన్ని నిర్ణయాలూ ముగ్గురు కమిషనర్ల ఆమోదంతో, ఏకాభిప్రాయంతోనే జరిగాయని స్పష్టం చేశాయి. ఈ కమిషన్‌లో ఏదైనా అంశంపై ఇద్దరు సభ్యులు ఏకాభిప్రాయానికి వస్తే మెజారిటీ నిర్ణయం అమలయ్యే నిబంధన ఉన్నప్పటికీ.. 'సర్' సహా కీలక నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి.కాగా.. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి.. 10 నెలల్లో కనీసం 14 సార్లు కొన్ని నిర్ణయాలపై అభ్యంతరం వ్యక్తం చేసినట్టు ఓ ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. ముఖ్యంగా ఓటర్ల జాబితా, ఫారమ్–6లో మార్పులు, ఓటర్ల సమాచారాన్ని కేంద్రీకృతం చేయడం వంటి అంశాలపై వారు ప్రశ్నలు లేవనెత్తినట్లు తెలిపింది. ఓటర్ల నమోదు నిబంధన–1960లో సవరణలు చేయకుండా చట్టబద్ధమైన ఫారమ్‌లో మార్పులు చేయడం చట్టవిరుద్ధం, అనధికారికమని వారు పేర్కొన్నట్లు వెల్లడించింది. అభ్యంతరాలు ఉన్నప్పటికీ వాటిని సవరించలేదని తర్వాత వాటిని సంధు నమోదు చేశారని కూడా పేర్కొంది.

## హానికర ఉత్పత్తుల ప్రచారంపై రాష్ట్రపతి ముర్ము కీలక వ్యాఖ్యలు

**ఇంటర్నెట్ డెస్క్:**

సినీ నటులు తమకున్న ప్రజాదరణను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తులను ప్రచారం చేసే ముందు వారు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని సూచించారామె. అయితే.. ముర్ము వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో చర్చలు జోరందుకున్నాయి. హానికరమన్న ప్రొడక్ట్స్‌ను ప్రచారం చేయొద్దని చెబుతున్నప్పుడు.. వాటి తయారీ, విక్రయాలపై ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కాగా.. నిన్న(మంగళవారం) 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్రపతి ముర్ము సినీ ప్రముఖులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యంగా యువత, పిల్లలపై సినీ తారలు చూపే ప్రభావాన్ని ప్రస్తావించారు. ప్రముఖుల మాటలు, చేతలు కోట్లాది మంది ప్రజల నిర్ణయాలను ప్రభావితం చేస్తాయన్న ఆమె.. వాటిని సమాజహితానికి మాత్రమే ఉపయోగించాలని సూచించారు. 'రియల్ స్టార్స్ వెలుగును పంచాలి.. చీకటిని కాదు' అన్న ఆమె వ్యాఖ్యలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తులకు ప్రచారకర్తలుగా వ్యవహరించడానికి ముందు వారు సామాజిక బాధ్యతను గుర్తుంచుకోవాలని ఆమె పరోక్షంగా సూచించారు. అయితే.. రాష్ట్రపతి వ్యాఖ్యలకు పలువురు మద్దతు తెలుపగా.. మరి కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నలు లేవనెత్తారు. ముఖ్యంగా చిన్నారులు, యువతపై సినీ తారల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల ప్రముఖుల ప్రకటనల విషయంలో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కొందరు పేర్కొన్నారు. అసలు సమస్య సెలబ్రిటీల ప్రచారంతోనే ముగిసిపోదని ఇంకొందరు కామెంట్ చేశారు. ఒక ప్రొడక్ట్ ఆరోగ్యానికి హానికరమని ప్రభుత్వం భావిస్తే.. దాని తయారీ, అమ్మకాలను ఎందుకు నిషేధించడం లేదని వారు నిలదీశారు.

## పీఓకేలో మారణ హోమంపై దర్యాప్తు జరగాలి..

### ఐరాసాలో పాక్‌ను ఎండగట్టిన కశ్మీరీ యువతి

**ఇంటర్నెట్ డెస్క్:**

పీఓకేలో సామాన్య పౌరుల్ని పాక్ దళాలు అన్యాయంగా పొట్టన పెట్టుకుంటున్నాయని ఓ కశ్మీరీ యువతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మారణహోమంపై స్వతంత్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద బాధితుల కోసం పనిచేసే ఏటీవీకే సంస్థ తరఫున తస్లీమా అఖ్తర్ జెనీవాలోని ఐక్యరాజ్య సమితి మానవహక్కుల మండలి 63వ సమావేశంలో తాజాగా ప్రసంగించారు. తమ కనీస హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న పౌరుల్ని పాక్ దళాలు చంపేస్తున్నాయని మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జాయింట్ ఆవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసనలు జరుగుతున్నాయని ఆమె మానవ హక్కుల మండలి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక సమస్యల పరిష్కారానికి, తమ హక్కుల సాధనకు ఆవామీ యాక్షన్ కమిటీతో పాటు ఇతర పౌర సంస్థలు నిరసనలు చేపడుతున్నాయని తెలిపారు. తమ హక్కుల



కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని పాక్ భద్రతా దళాలు కాల్చి చంపుతున్నాయని ఆరోపించారు. 'వందల మంది కార్యకర్తలను పాక్ దళాలు కాల్చి చంపాయి. కీలక నేతలను నిర్బంధించాయి. ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. అక్కడి రాజకీయ అస్థిరతకు, ప్రజల అసంతృప్తికి ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి' అని ఆమె అన్నారు.పీఓకేలో పౌరులకు తమ గొంతు వినిపించే స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో యూఎన్ మానవ హక్కుల మండలి తక్షణం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 'ఈ దారుణాలపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలి. ప్రతి మరణం వెనకున్న నేపథ్యం, ఇతర వివరాలను అందరికీ తెలియజేయాలి' అని ఆమె డిమాండ్ చేశారు. పాక్ పాలకుల వైఫల్యాలను కూడా ఆమె ఈ సందర్భంగా ఎండగట్టారు. 'భారత్‌లోని జమ్మూకశ్మీర్‌లో నైపుణ్యాలు మొదలు అన్ని కోణాల్లో అభివృద్ధి జరుగుతోంది. స్థానిక వ్యాపారులకు అవకాశాలు పెరిగాయి., స్మార్ట్ సిటీలు, గ్రామీణ మౌలిక వసతుల కల్పనతో అభివృద్ధిని మరింత వేగవంతమైంది' అని ఆమె చెప్పారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రాష్ట్రంలో కరెంట్ పోయింది: కేటీఆర్

**హైదరాబాద్,**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రాష్ట్రంలో కరెంట్ పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే కరెంట్ ఉండదని తాము ముందే చెప్పామని ఆయన గుర్తు చేశారు. తాము అప్పుడు చెప్పిందే ప్రస్తుతం జరుగుతోందని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజులో కనీసం 6 గంటలు కూడా విద్యుత్ సరఫరా ఉండట్లేదని పేర్కొన్నారు. ఇది ఎల్‌నినో ఎఫెక్ట్ కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రభావమని వ్యంగ్యంగా అన్నారు.థర్మల్ పవర్ స్టేషన్లకు బొగ్గు కూడా ఇవ్వలేక పోతున్నారంటూ రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో 1980లో ఫొటో ట్రెండ్ నడుస్తుంటే.. తెలంగాణలో మాత్రం 1980 నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యుత్ సమస్యపై అధిక దృష్టి పెట్టామని గుర్తు చేశారు. వ్యవసాయం, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ ఇచ్చామని వివరించారు. విద్యుత్ అంశంపైనే తమ మలి దశ ఉద్యమం నడిచిందని చెప్పారు. అద్భుతమైన విద్యుత్ వ్యవస్థను బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రూపొందించారని ఈ సందర్భంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.

## ఈసీ నియామక చట్టంపై సుప్రీంలో భిన్న తీర్పులు

**ఢిల్లీ,**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ), ఇతర ఎన్నికల కమిషనర్ల (జుజ) నియామకానికి సంబంధించిన 2023 కొత్త చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భిన్న తీర్పు (రాజూశ్రీఈ ఎవతీఎఅఖ్) వెలువడింది. ఈ పిటిషన్లను విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి (జశీఅర్‌ఈఉశీఅ దీవఅఎష్ట్ర) పంపాలనే అంశంపై ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏకీభవించలేకపోయింది. ఈ కేసును విచారించిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎస్.సి. శర్మలతో కూడిన ధర్మాసనం కేసును విస్తృత ధర్మాసనానికి నివేదించాలా వద్దా అనే అంశంపై చెరో అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ వేర్వేరు ఉత్తర్వులు జారీ చేశారు.జస్టిస్ దీపాంకర్ దత్తా ఆవేదన: సంస్థాగత ఐక్యత దృష్ట్యా ఈ అంశంపై ధర్మాసనం ఏకగ్రీవ తీర్పు ఇచ్చి ఉంటే బాగుండేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. అభిప్రాయ భేదాలు తలెత్తడం వల్లే సుదీర్ఘమైన ఉత్తర్వులు రాయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

**పాలకులు చట్టానికి లోబడి ఉండాలి**

తీర్పు సందర్భంలో జస్టిస్ దీపాంకర్ దత్తా కొన్ని సంచలన, కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాలకులు చట్టానికి లోబడి ఉండాలి.. వారెవరూ చట్టానికి అతీతులు కారు' అని స్పష్టం చేశారు. వ్యక్తుల ఇష్టాయిష్టాలు లేదా అభీష్టం ప్రకారం కాకుండా, రాజ్యాంగం, చట్టాల పరిధిలోనే పరిపాలన సాగాలని ఉద్ఘాటించారు.

**కొలీజియం వ్యవస్థపై స్పష్టత**

జడ్జీల నియామకం, కొలీజియం వ్యవస్థపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించింది.'జడ్జీలే తమ సహచర జడ్జీలను నియమించుకుంటున్నారు' అనే వార్తలు లేదా ప్రచారం తీవ్ర అసత్యమని తేల్చిచెప్పింది. అభ్యర్థుల పరిశీలన, ఎంపిక విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇంటెలిజెన్స్ బ్యూరో (×దీ), ఇతర నిఘా వర్గాల పాత్ర ఎంతో స్పష్టంగా ఉంటుందని వివరించింది.

## వికారాబాద్‌లో దారుణం.. చిన్నారులతో అసభ్యంగా ప్రవర్తించిన టీచర్..

**వికారాబాద్,**

పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడిపై తీవ్ర ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. పాఠశాలలో చదువుతున్న ఓ బాలికతో టీచర్ అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు రావడంతో ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. టీచర్ ప్రవర్తనతో ఇబ్బందికి గురైన బాలిక ఈ విషయాన్ని సంరక్షుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో వారు పరిగి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు సదరు ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. బాలిక నుంచి.. ఆమె సంరక్షుల నుంచి వివరాలు సేకరిస్తూ ఘటనకు సంబంధించిన పూర్తి అంశాలను పోలీసులు ఆరా తీస్తున్నారు.ఇదిలా ఉండగా.. సదరు ఉపాధ్యాయుడు గతంలోనూ విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయని సంరక్షులు చెబుతున్నట్లు సమాచారం. దీంతో ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పరిగి సర్కిల్ పరిధిలో వరుసగా విద్యార్థినులకు సంబంధించిన ఇలాంటి ఘటనలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోంది. నిన్న దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఘటన వెలుగులోకి రాగా.. తాజాగా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో ఘటన బయటపడింది. పాఠశాలల్లో చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు, సంరక్షుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## ఎన్నికల సంఘంపై ప్రియాంక, రాహుల్, ఖర్గే ఘాటు వ్యాఖ్యలు

**ఢిల్లీ,**

ఎన్నికల నిష్పాక్షికతపై రాజకీయ రచ్చ పీక్ స్టేజ్‌కి చేరింది. తాజాగా ఓ ప్రముఖ ఆంగ్ల దినపత్రిక ప్రచురించిన కథనం ఆధారంగా కాంగ్రెస్ అగ్రనేతలు ఎన్నికల సంఘం మీద తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. జుజ× పనితీరుపై మండిపడుతున్నారు. కేరళలోని మలప్పురం జిల్లా నిలంబూరులో మీడియా సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. ఎన్నికలు పారదర్శకంగా జరగకపోతే ప్రజాస్వామ్యానికి అర్థమే లేదని, ఎన్నికల్లో అక్రమాలు జరగడానికి ఎన్నికల సంఘం సహకరిస్తే అది ప్రజాస్వామ్యంపై జరిగే తీవ్రమైన దాడి అని ఆమె పేర్కొన్నారు.ఎన్నికల కమిషనర్లకు ఈ అక్రమాల గురించి తెలిసి కూడా అనుమతిస్తుంటే, అది తీవ్రమైన 'దేశద్రోహ చర్య' క్రిందికే వస్తుందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.ఓటు చోరీ అనేది భారత ప్రజలకు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా జరిగే నేరమని కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గే అన్నారు.

## 'ది ప్యారడైజ్' కోసం నాని ప్రత్యేక విజ్ఞప్తి.. సీఎం రేవంత్ స్పందన ఇదే

**హైదరాబాద్,**

'ది ప్యారడైజ్' సినిమాకు సంబంధించి నేచరల్ స్టార్ నాని చేసిన ప్రత్యేక విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. భద్రతా మార్గదర్శకాలను గౌరవించినందుకు నానికి అభినందనలు తెలియజేశారు. యువ తెలంగాణ దర్శకుడు ఓదెల శ్రీకాంత్‌కు ప్రశంసలు కురిపించారు. ప్రజా భద్రత, జనసమూహ నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తును పరిశీలించిన అనంతరం పోలీసులు నిర్ణయం తీసుకుంటారని ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.కాగా.. నేచరల్ స్టార్ నాని నటించిన 'ది ప్యారడైస్' సినిమా ఈనెల 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో 'ది ప్యారడైజ్' ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ఓ థియేటర్‌కు వెళ్లి ప్రేక్షకులతో కలిసి చూసేందుకు అనుమతి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని నాని కోరారు. అమల్లో ఉన్న అన్ని అవసరమైన ప్రోటోకాల్స్, భద్రతా మార్గదర్శకాలను తప్పకుండా పాటిస్తామని చెప్పారు. ప్రజల భద్రతకే తమ తొలి ప్రాధాన్యమని, తన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని నాని కోరారు.

## చర్చలు విఫలం...

### ఐదు రోజులు బ్యాంకులు బంద్!

### సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల సమ్మె

**న్యూఢిల్లీ**

దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలకు మరోసారి అంతరాయం ఏర్పడనుంది. బ్యాంకు యూనియన్లు, ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్బీయూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఫలితంగా సెప్టెంబర్ చివరి వారంలో వరుసగా ఐదు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. వారానికి ఐదు రోజుల పనిదినాలు, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ బ్యాంకు సంఘాలు కొంతకాలంగా నిరసనలు తెలుపుతున్నాయి. ఈ క్రమంలో ఆర్థిక శాఖ సూచన మేరకు మంగళవారం డిప్యూటీ లేబర్ కమిషనర్తో జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఫార్మాడ్రగ్స్ మత్తులో యువత

దేశం లోని అనేక రాష్ట్రాల్లో యువత హెరాయిన్ అనే మత్తు పదార్థానికి బానిసలవుతున్నారు. మార్ఫిన్, కోడైన్, ఆక్సికోడోన్, ఫెంటానిల్, హెరాయిన్ అనేవి ఓపియాయిడ్లు. ఇవి మెదడు, నాడీ వ్యవస్థపై ప్రధానంగా నొప్పి తగ్గించడానికి వినియోగిస్తారు. వైద్యపరంగా సరైన మోతాదులో వీటిని వినియోగిస్తే నొప్పి నియంత్రణలో సహాయపడతాయి. వీటిని వ్యసనంగా చేసుకుని ఎక్కువ మోతాదులో వాడితే లేదా తప్పుగా వాడితే నిద్రమత్తు, మలబద్ధకం, శ్వాస నెమ్మదించడం, క్రమంగా ప్రాణాంకతం కావచ్చు. జనాభా శాతంతో చూస్తే ఒపియాయిడ్ సమస్య మిజోరం, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, మణిపూర్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. పదేళ్ల వయసు నుంచి 75 ఏళ్ల వృద్ధుల వరకు దాదాపు 2% మంది హెరాయిన్‌ను అత్యధికంగా వినియోగిస్తున్నారని 2018 నాటి సర్వేలో బయటపడింది. అలాగే పాఠశాల విద్యార్థుల్లో వీటి వినియోగం 2.8 శాతంగా నమోదైంది. హెరాయిన్‌కు బానిసైన యువతలో చదువు, ఉద్యోగం, సామాజిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం ఉంటోంది. శారీరక, మానసిక ఆరోగ్యం బాగా దెబ్బతింటోంది. ఒంటరితనం.. లాభసాటి వ్యాపారం డ్రగ్స్ అక్రమ రవాణాలో అగ్రస్థానంలో ఉన్న పంజాబ్‌లో ప్రస్తుతం హెరాయిన్ లభ్యత బాగా తగ్గిపోవడంతో దాని స్థానంలో ఫార్మాస్యూటికల్ డ్రగ్స్ వినియోగం యువతలో పెరిగింది. ఈ ఫార్మాస్యూటికల్ మత్తు పదార్థాలు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద మొత్తంలో పంజాబ్ లోకి వస్తుండడం వీటిని నివారించడం పోలీస్‌లకు పెద్ద సవాలుగా మారింది. ఈ ఫార్మాడ్రగ్స్‌లో ఎక్కువ భాగం పంజాబ్‌లో తయారు కావడం లేదు. ఇవి హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీల్లో తయారవుతున్నాయి.

ఈ రాష్ట్రాలకు సంబంధించిన మత్తుమందుల్లో 11.54 లక్షల ఫార్మాస్యూటికల్ మాత్రలు, కాప్సూల్స్‌ను గత సంవత్సరం నుంచి స్వాధీనం చేసుకున్నారు. పంజాబ్‌లో అందుబాటులో ఉన్న ఈ డ్రగ్స్ లో సుమారు 80% ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నాయని అంచనా. ఇది గతంలో ఉన్న పరిస్థితికి పూర్తి విరుద్ధం. అప్పట్లో పంజాబ్ లోకి అక్రమంగా వచ్చే డ్రగ్స్‌లో సుమారు 80 శాతం పాకిస్థాన్ సరిహద్దు అవతలి నుంచి అక్రమ రవాణా అయ్యేవి. 2024లో పంజాబ్‌లో పెద్ద మొత్తంలో మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నారు. 2024 తొలి ఆరు నెలల్లోనే 215 కిలోల హెరాయిన్ స్వాధీనం అయింది. రైతు భరోసాకు డ్రోన్ టెక్నాలజీ ఇప్పుడు కొత్త ధోరణి పంజాబ్‌లో కనిపిస్తోంది. ఫార్మా ఔషధాల దుర్వినియోగం ఎక్కువైంది. ఇప్పుడు ఫార్మాడ్రగ్స్ ఉత్పత్తి అయ్యే రాష్ట్రాలు, వాటిని ఇతర ప్రాంతాలకు తరలించే మార్గం లోని రాష్ట్రాలు కలిసి డ్రగ్స్ తయారీదారులు, పంపిణీదారులు, అలాగే వ్యవస్థీకృతంగా పనిచేస్తున్న డ్రగ్ నెట్‌వర్క్‌లపై సమన్వయంతో చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. డ్రగ్స్ తయారీ యూనిట్ల నియంత్రణ, విక్రయం, కొనుగోలు, రవాణా వీటిన్నిటినీ పర్యవేక్షించడం, అవి పంజాబ్‌కు అక్రమంగా మళ్లించబడకుండా నిరోధించడం తదితర కార్యకలాపాల నివారణకు పాకిస్థాన్ సరిహద్దు నుంచి డ్రోన్ల ద్వారా మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి బిఎస్ఎఫ్, పోలీస్ దళాలు బహుళ స్థాయి చర్యలు చేపట్టారు. ఈ చర్యల ఫలితంగా పంజాబ్‌లో వీధుల్లోనే విచ్చలవిడిగా లభించే హెరాయిన్‌ను అడ్డుకోగలిగారు. దీంతో పంజాబ్ యువతకు హెరాయిన్ లభ్యంకాక, మత్తు కలిగించే ఫార్మాడ్రగ్స్ వాడటం ప్రారంభమైంది. సెప్టెంబర్ 3న మొబైల్ డ్రోన్ గుర్తింపు వేదిక అయిన 'డ్రోన్ సెన్స్ డి 200 ప్రో'కు చెందిన మూడు యూనిట్లు సరిహద్దు జిల్లాల్లోని వ్యూహాత్మక ప్రాంతాల్లో ఏర్పాటయ్యాయి. డ్రగ్స్‌ను అక్రమంగా రవాణా చేసే డ్రోన్లకు సంబంధించిన కార్యకలాపాలను గుర్తించి, వాటి ఖచ్చితమైన స్థానాన్ని, డ్రోన్లు ఎక్కడైతే డ్రగ్స్‌ను విడిచిపెడతాయో కనుక్కోగలగడం ఈ డ్రోన్‌సెన్స్ డి 200 ప్రో వ్యవస్థ లక్ష్యం. దీని ద్వారా భద్రతా సిబ్బంది సకాలంలో అక్కడకు చేరుకుని చర్యలు తీసుకోగలుగుతుంది. ఈ చర్యల కోసం 52 డ్రోన్ రెస్పాన్స్ టీమ్స్ (డిఆర్‌టిఎస్) ఏర్పాటయ్యాయి. వీటిలో 147 మంది పోలీస్ సిబ్బంది ఉంటారు. ఈ బృందాలు బిఎస్ఎఫ్‌తో కలిసి పనిచేస్తాయి. డ్రోన్ల డ్రగ్స్ రవాణా సంబంధమైన హెచ్చరికలు వచ్చిన వెంటనే ఈ బృందాలు స్పందించి డ్రోన్లు ఎక్కడైతే డ్రగ్స్‌ను జారవిడిచాయో అక్కడకు వెళ్లి నిఘా ఉంటాయి. ఆ ప్రదేశాల్లో గస్తీ కాసి, డ్రగ్స్‌ను తీసుకెళ్లడానికి వచ్చిన వారిని పట్టుకుంటాయి. ఈమేరకు పోలీసులు మొత్తం 9 యాంటీ డ్రోన్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు.



వీటిలో 3 'బాజ్'యాంటీడ్రోన్ వ్యవస్థలు. గత సంవత్సరం ఆగస్టు నుంచి అమృత్‌సర్, తరన్ తారన్, ఫిరోజ్‌పూర్ ప్రాంతాల్లో ఇవి పనిచేస్తున్నాయి. ఇవి డ్రగ్స్ రవాణా డ్రోన్ల కదలికలను ముందుగానే పసికట్టి వాటి కమ్యూనికేషన్‌ను స్తంభింప చేస్తాయి. అలాగే సరిహద్దు ప్రాంతాల్లో విలేజీ డిఫెన్స్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలే పోలీసులకు కళ్లు, చెవులుగా పనిచేస్తాయి. 'యుద్ధ్ నషా విరుద్ధ్ (మాదకద్రవ్యాల వ్యతిరేక) ప్రచారం ద్వారా 2025 మార్చి 1నుంచి డ్రగ్స్ అక్రమ రవాణాదారులైన దాదాపు 80,000 మందిని అరెస్ట్ చేశారు. డ్రగ్ నెట్‌వర్క్‌ల ఆర్థిక పునాదులను దెబ్బతీయడానికి ఆర్థిక ఆంక్షలతో కూడిన చర్యలను తీసుకుంటున్నారు. డ్రగ్స్ ఉత్పత్తికి, అక్రమ రవాణాకు పాల్పడిన వారికి సంబంధించిన రూ. 336 కోట్లకు పైగా ఆస్తులను స్తంభింప చేశారు.

# ఎస్ఐఆర్‌లో అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించాలి

## –బీఎల్‌వో సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక.

**నారాయణపేట, సెప్టెంబర్,23, అక్షర కలం;**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఓటు హక్కు ఉండేలా బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ లు) సమగ్రంగా సర్వే నిర్వహించి, అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు.బుధవారం నారాయణపేట పట్టణంలోని 142, 143 పోలింగ్ స్టేషన్ల పరిధిలో కొనసాగుతున్న బీఎల్‌వోల సర్వేను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ఖసందర్భంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో నోటీసులు అందుకున్న ఓటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి వివరాలను ధృవీకరించాలని, వారి నుంచి అవసరమైన ధృవీకరణ పత్రాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని బీఎల్‌వోలకు ఆమె సూచించారు.



ఓటర్ల వివరాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో ధృవీకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కౌన్సిలర్ ఎల్.అరుణ పాల్గొన్నారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ**

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసి అధ్యాపకులు, విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో విద్యాబోధన, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై విద్యార్థులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ సూచించారు.

**మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష**

ఆ తర్వాత జిల్లా కలెక్టర్ నారాయణపేట మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. పట్టణంలో కొనసాగుతున్న పరిశుభ్రత చర్యలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ సేవలను సమర్థవంతంగా అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు.. కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

**రెడ్ అలర్ట్ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరువులు, వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని




ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో 24 గంటలూ అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు తక్షణ సహాయం అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాగులు, చెరువులు, వరద ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.

# గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించి. సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట,

**అక్షర కలం./ భద్రాచలం**

గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అన్నారు. మంగళవారం నాడు రాత్రి గణనాథులు నిమజ్జనం జరిగే ప్రదేశాలను సందర్శించి అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం ప్రదేశంలో



అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు.అధికారుల యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాలలో గజ ఈతగాళ్లతోపాటు వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచడం జరిగిందని ప్రత్యేకంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.గణనాథులను నిమజ్జనం జరిగే ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు,బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు.ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను కూడా పాటించాలని కోరారు.పోలీసు వారు తెలిపిన సూచనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ, మత్స్యశాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి ముందే భద్రాచలం ఆలయ పనులు పూర్తి చేయాలి.

## ఇందిరమ్మ ఇళ్ల తో పేదల సొంతింటి కల సహకారం.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసేలా వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి, గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో పనులు నిర్వహించాలని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

బుధవారం భద్రాచలం చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుగా శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.తదుపరి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజులతో కలిసి మంత్రి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉత్తర ద్వారం వద్ద ఉన్న దమ్మక్క విగ్రహం ప్రాంతం నుంచి పరిశీలన ప్రారంభించి, వివిధ నిర్మాణ పనుల పురోగతి, ప్రస్తుత దశ, పూర్తికి అవసరమైన సమయం, మానవ వనరులు, నిర్మాణ సామగ్రి తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. లిఫ్టులు, స్లాబ్‌లు, రాతి పనులు, రహదారుల అభివృద్ధి, నిర్మాణ సామగ్రి లభ్యత, సిబ్బంది సమీకరణ, అదనపు నిధులు, సాంకేతిక సమన్వయం తదితర అంశాలపై పనుల వారీగా పురోగతిని పరిశీలించారు. ప్రతి విభాగానికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించి, వారంవారీ ప్రణాళిక ప్రకారం పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.275 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇప్పటికే పనులు వేగం పుంజుకున్నాయని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పూర్తి చేసేందుకు అధికారులు సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని తెలిపారు. శ్రీరామనవమికి ముందుగానే ప్రధాన పనులు పూర్తయ్యేలా రివర్స్ ప్లానింగ్ రూపొందించుకోవాలని, గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయం, మాడ వీధులు, అంతర్గత ప్రాకారం, బాహ్య ప్రాకారం తదితర ప్రాంతాల్లో చేపడుతున్న పనులను ముందుగానే పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.లిఫ్ట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి ప్రతి మూడు రోజులకు ఒక లిఫ్ట్ పనిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన మానవ వనరులను పెంచుకోవాలని, సిబ్బంది కొరత వల్ల పనులు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నిర్మాణ సామగ్రి అందుబాటులో లేక పనులకు అంతరాయం కలగకుండా సెంటరింగ్ తదితర సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని, అవసరమైన చోట బూమ్ పంపులు, ఇతర యంత్ర పరికరాలను వినియోగించి పనుల సామర్థ్యాన్ని పెంచాలని





తెలిపారు.స్లాబ్ పనుల్లో ఒక దశ పూర్తయ్యే వరకు తదుపరి దశకు సంబంధించిన ఏర్పాట్లు ఆలస్యం కాకుండా సమాంతరంగా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. పనుల మధ్య ఖాళీ సమయం తగ్గించి నిరంతరాయంగా నిర్మాణ కార్యకలాపాలు కొనసాగేలా సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ప్రతి పనికి వారంవారీ లక్ష్యాలను నిర్దేశించి, ఆ లక్ష్యాల మేరకు పురోగతి లేకపోతే కారణాలను వెంటనే గుర్తించి పరిష్కరించాలన్నారు.రాతి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన నిపుణులు, సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించి రోజువారీ లక్ష్యాలతో పనులు నిర్వహించాలని తెలిపారు. చివరి దశలో రాతి పనులు పెండింగ్‌లో ఉండకుండా ముందుగానే పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. గతంలో చేపట్టిన భారీ ఆలయ, జాతర ప్రాంతాల నిర్మాణ పనుల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.ఆలయ నిర్మాణంలో నాణ్యతతో పాటు శాస్త్రోక్తతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ఆలయ సంప్రదాయాలు, నిర్మాణ విధానాలకు అనుగుణంగా పనులు సాగుతున్నాయా అనే అంశాన్ని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. నిర్మాణ నాణ్యతలో ఎలాంటి లోపాలకు తావులేకుండా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసర రహదారుల అభివృద్ధికి సంబంధించి సుమారు రూ.25 కోట్ల ప్రతిపాదనను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను సమన్వయంతో అభివృద్ధి చేయాలనిసూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు. ఆలయ పనుల పురోగతిపై ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని తెలిపారు. నిర్ణీత గడువులు, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ సమన్వయంతో పనిచేసి పనులను సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, ఇంజనీరింగ్ అధికారులు, ఆర్కిటెక్ట్‌లు, సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మరియు పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలాచర్యలుతీసుకుంటున్నామని తెలిపారు.బుధవారం భద్రాచలం అంబ సత్రం మార్గంలోని కాలనీలో లబ్ధిదారు మామిడి మౌనిక నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంతింటి భరోసా కల్పించి వారి జీవితాల్లో ఆనందం నింపాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ మూడో విడతలో, అవసరమైతే నాలుగో విడతలోనూ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట







# భారత్ పసిడి బోణీ

ఆసియా క్రీడల్లో భారత్ తొలి స్వర్ణం సాధించింది. మహిళల క్రికెట్‌లో భారత జట్టు పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. మంగళవారం జరిగిన ఫైనల్లో టీమిండియా 147 పరుగుల భారీ తేడాతో శ్రీలంకను చిత్తు చేసి బంగారు పతకాన్ని దక్కించుకుంది. ఆసియా క్రీడల్లో భారత మహిళా క్రికెట్ టీమ్‌కు ఇది రెండో పసిడి పతకం కావడం విశేషం. 2022లో కూడా భారత్ క్రికెట్‌లో స్వర్ణం సాధించిన సంగతి తెలిసిందే. ఇక శ్రీలంకతో జరిగిన ఫైనల్లో హర్మన్‌సేన ఆల్‌రౌండ్‌షోతో అదరగొట్టింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. మరిన్ని కనుగొనండి వార్తల సబ్‌స్క్రిప్షన్ బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ ఇ-పేపర్ యాక్సెస్ చాశ్రీంశీ =ఘుఁ - జూరాల నుంచి సాగునీటి విడుదల చాఁజవతీఱంవఎవత్ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన శ్రీలంక 15.4 ఓవర్లలో 69 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లు అసాధారణ బౌలింగ్‌తో ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో సఫలమయ్యారు. ఓపెనర్‌గా దిగిన కెప్టెన్ చామరి ఆటపట్టు 5 ఫోర్లతో 29 పరుగులు చేసింది.

# లంకపై భారత్ గెలుపు... స్వర్ణం మనదే

నిషిన్: ఏసియన్ గేమ్స్‌లో భారత జట్టు బంగారు పతకం గెలుచుకుంది. టి20 మహిళా విభాగంలో శ్రీలంకపై భారత జట్టు గెలిచి స్వర్ణం కైవసం చేసుకుంది. లంకపై భారత జట్టు 147 పరుగుల తేడాతో గెలిచి రికార్డు సృష్టించింది. భారత జట్టు తొలత బ్యాటింగ్ చేసి 216 పరుగులు చేసింది. అనంతరం 69 పరుగులకే ఆలౌటై ఘోర ఓటమిని చవిచూసింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ మూడు వికెట్లు, షఫాలీ వర్మ, శ్రీ చరణి, శ్రేయాంక పాటిల్ తలో రెండు వికెట్లు తీసి లంక కోలుకోలేని దెబ్బతీశారు. భారత బ్యాట్స్‌మెన్లు స్మృతి మంధాన (79), షఫాలీ వర్మ(48), రిఛా ఘోష్(49) పరుగులు చేశారు. లంక రజతం సరిపెట్టుకుంది. బంగ్లాదేశ్‌పై గెలిచిన పాక్‌కు కాంస్యం దక్కింది.

# రెండు పరుగులతో జపాన్ పై టీమిండియా గెలుపు

కాంటో: ఏషియన్ గేమ్స్‌లో భాగంగా టి20ల్లో జపాన్‌పై భారత జట్టు విజయం సాధించింది.

జపాన్‌పై టీమిండియా రెండు పరుగుల తేడాతో గెలిచింది. వర్షం పడడంతో ఐదు ఓవర్లకు ఆటను కుదించారు. భారత జట్టు ఐదు ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 32 పరుగులు చేసింది. జపాన్ జట్టు ఐదు ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 30 పరుగులు చేసి ఓటమిని చవిచూసింది. వాషింగ్టన్ సుందర్ రెండు ఓవర్లలో 13 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. భారత బ్యాట్స్‌మెన్లలో 16 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA




# ఘనంగా "పిఠాపురంలో అలా మొదలైంది" చిత్ర సక్సెస్ మీట్

డా. రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, అన్నపూర్ణమ్మ, సన్నీ అఖిల్, విరాట్, సాయి ప్రణీత్, శ్రీలు, ప్రత్యూష, రెహానా ప్రధాన పాత్రల్లో ప్రముఖ దర్శకులు 'ప్రేయసి రావే' ఫేమ్ మహేష్ చంద్ర దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పిఠాపురంలో? అలా మొదలైంది'. ఈ సినిమాని మహేష్ చంద్ర సినిమా టీమ్, ఎవర్ గ్రీన్ ఎపిక్ సినిమా సంయుక్త నిర్మాణంలో దుండిగళ్ళ బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్.ఎం. మురళి (గోదారి కిట్టయ్య) నిర్మించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 18న విడుదల చేయగా ఈ చిత్రానికి వచ్చిన అనూహ్యస్పందన పై చిత్ర బృందం తమ సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ×పృథ్వీ రాజ్ మాట్లాడుతూ...× "తల్లిదండ్రులు పిల్లల క్షేమం కోసం చెప్పే విషయాలు వినకపోతే పిల్లల జీవితాలు ఎలా తారుమారవుతాయో చెబుతూ వచ్చిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులంతా ఆదరించడం చాలా సంతోషంగా ఉంది. నేను మొదటిసారి నటించిన సినిమాలో హీరో రాజేంద్రప్రసాద్ గారు. పైన చిన్న నిర్మాతల పాలిట దేవుడు. సమాజంలో సాధారణంగా చూస్తుంది కొన్ని యదార్థ సంఘటనలను ఈ సినిమా ప్రతిబింబిస్తుంది. ఎవరైనా ఒక ఆర్టిస్ట్ బాగా నటిస్తే వారి ప్రతిభను గుర్తించే గొప్ప వ్యక్తులు అంతా ఈ సినిమాలో ఉన్నారు. తెలుగు అమ్మాయిలు హీరోయిన్ గా నటించిన సినిమా ఇది. పవన్ కళ్యాణ్ గారి నియోజకవర్గం పేరిట వచ్చిన ఈ సినిమా ఆయనకు తగ్గట్లు ఎక్కడ తగ్గకుండా ఉంటుంది. ఆయన సినిమాను గుర్తిస్తారని అనుకుంటున్నాను. ప్రేక్షకులు అంతా సినిమాను మరింత ఆదరించవలసిందిగా కోరుకుంటున్నాము" అన్నారు.

# 'జనవరి 12 విడుదల' మూవీ నుంచి దీపుగా కృతి శెట్టి

విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో మోస్ట్ అవైటెడ్ ఫెస్టివ్ ఎంటర్‌టైనర్ 'జనవరి 12 విడుదల' శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్‌డేట్ ఆసక్తిని పెంచుతోంది. 'బావ బామ్మర్ది సౌజన్యంతో' అనే ఇంట్రెస్టింగ్ ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్ర టైటిల్‌ను మేకర్స్ ఇటీవల హిలేరియస్, ఎంటర్‌టైనింగ్ వీడియో ద్వారా ప్రకటించారు. దీంతో సినిమాపై బజ్ మరింత పెరిగింది. ఇప్పటికే వెంకటేష్, కళ్యాణ్ రామ్ ఫస్ట్ లుక్స్‌ను పరిచయం చేసిన మేకర్స్.. తాజాగా హీరోయిన్ కృతి శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆమెను 'దీపు' గా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో కృతి శెట్టి ట్రెడిషనల్ అవతార్‌లో ఆకట్టుకున్నారు. పర్పుల్-పింక్ కలర్ హాఫ్ సారీలో అందంగా కనిపించారు. ఆమె ఆహ్లాదకరమైన చిరునవ్వు ఈ ఫస్ట్ లుక్‌కు మరింత చార్మ్, ఎలిగెన్స్‌ను సుకొచ్చింది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, తమ్మిరాజు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ ఏఎస్ ప్రకాష్, ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. వెంకటేష్, కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌కు తోడు కీర్తి సురేష్, కృతి శెట్టి లాంటి స్టార్స్ ఉండటంతో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తుండటంతో ఈ చిత్రం ఫెస్టివల్ సీజన్‌లో ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా ఉండబోతోంది. ఈ చిత్రం జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంక్రాంతి సీజన్ అనిల్ రావిపూడికి సక్సెస్‌ఫుల్ విండోగా నిలుస్తూ వస్తోంది. తన సినిమాలను వరుసగా ఫెస్టివ్ సీజన్‌లో విడుదల చేస్తూ బలమైన కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌ను అందించిన అనిల్ రావిపూడి.. ఈసారి 'జనవరి 12 విడుదల'తో అద్భుతమైన కమర్షియల్ ఎంటర్‌టైనర్ అందించబోతున్నారు. తారాగణం: విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్, కీర్తి సురేష్, కృతి శెట్టి



# కార్తికేయ హీరో, దర్శకుడిగా 'కమ్‌బ్యాక్' కొత్త సినిమా

ట్యాలెంటెడ్ టాలీవుడ్ యంగ్ హీరోల్లో కార్తికేయ గుమ్మకొండ ఒకరు. 'ఆర్ఎక్స్ 100'లో ఆయన నటనకు ఎంతో మంది అభిమానులు ఏర్పడ్డారు. హీరోగా మాత్రమే కాదు... నటుడిగానూ ప్రేక్షకుల మదిలో ఓ ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. తనలో స్టైలిష్ విలన్ ఉన్నాడని 'నానీస్ గ్యాంగ్ లీడర్'తో చూపించారు. కోలీవుడ్ స్టార్ అజిత్ 'వలిమై'లో తనదైన విలనిజంతో తమిళ ప్రేక్షకులనూ ఆకట్టుకున్నారు. అయితే ఆయన నుంచి సినిమా వచ్చి రెండేళ్ళు దాటుతోంది. ఇప్పుడు కార్తికేయ గుమ్మకొండ మళ్ళీ కమ్‌బ్యాక్ ఇస్తున్నారు. కథానాయకుడిగా రెండేళ్ళ విరామం తర్వాత కార్తికేయ గుమ్మకొండ చేస్తున్న సినిమా 'కమ్‌బ్యాక్'. ఈ సినిమా ప్రత్యేకత ఏమిటంటే... 'కమ్‌బ్యాక్'తో కార్తికేయ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న సినిమాను ఆయన పుట్టినరోజు సెప్టెంబర్ 21న అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా ఓ స్పెషల్ గ్లింప్స్ విడుదల చేశారు. కార్తికేయ క్రియేటివ్ వర్క్స్ పతాకంపై రూపొందుతున్న ఈ సినిమాకు ఆయన సతీమణి లోహితా రెడ్డి నిర్మాత. 'బాక్సింగ్ వరల్డ్‌లో తన పేరు వినిపించి మూడేళ్ళు అవుతోంది. నేనింకా ప్రొఫెషన్ మారిపోయి ఉంటాడేమో అనుకున్నాను. మూడేళ్ళు అవుతుందని నీకు గుర్తు అన్నా ఉంది. అది నాకు కూడా లేదు. అయినా ఇప్పుడు వచ్చి ఏం చేస్తాడు? యా... దట్స్ ట్రూ (అది నిజమే). ఇట్ ఫీల్స్ లైక్ సూసైడ్ మిషన్ (ఓ విధంగా అది ఆత్మహత్య చేసుకోవడమే). మూడేళ్ళ నుంచి ఏమైపోయాడో తెలియలేదు. ఇన్ని రోజులు ఏం చేస్తున్నాడు?' అని వాయిస్ ఓవర్ వినిపిస్తున్న సమయంలో తెరపై టెక్నీషియన్ల పేర్లు పరిచయం చేశారు. ఆ తర్వాత స్కిప్పింగ్, బాక్సింగ్ చేస్తున్న హీరోని చూపించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఐసీయూలోకి 'ప్రైవేట్' వైపరీత్యం

## రోగాన్ని నయం చేయాల్సిన చోటే అత్యవసర చికిత్స అవసరం.!

## దేవరకొండలో ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌ల అక్రమాల 'స్కానింగ్'

## వైద్య ఆరోగ్యశాఖ ఆకస్మిక తనిఖీలో బయటపడ్డ అవినితి గుట్టు

## నిబంధనలు 'ఫెయిల్'.. శ్రీ బాలాజీ, శ్రీ దుర్గా సెంటర్లు సీజ్ చేసిన అధికారులు

## జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేయాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రోగాన్ని నిర్ధారించి ప్రాణాలు కాపాడాల్సిన నల్గొండ జిల్లాలోని కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు ల్యాబ్ లు ఇప్పుడు తీవ్ర నిబంధనల 'లక్షణాలు' లేక 'వెంటిలేటర్'పైకి చేరుకున్నాయి.! కనీస అర్హత లేని వ్యాపారుల చేతుల్లో చిక్కుకుని, నకిలీ సర్టిఫికెట్ల ఇన్ఫెక్షన్‌తో విలవిలలాడుతున్నాయి. కనీస ప్రాథమిక అనుమతులు లేవు, నిబంధనలకు అనుగుణంగా లైసెన్సులు అసలే లేవు..అయినా సరే హై-రేడియేషన్ వెదజల్లే ఎక్స్‌రేలు, సీటీ స్కాన్ల పేరుతో ప్రజల జేబులకు చిల్లులు పొడుస్తూ, వారి ఆరోగ్యాన్నే 'ఐసీయూ'కి నెట్టేస్తున్నాయి నల్గొండ జిల్లా లోని కొన్ని డయాగ్నొస్టిక్ సెంటర్లు. ఈ క్రమంలో దేవరకొండలోని ప్రైవేట్ క్లినిక్‌ల అక్రమాలను 'డయాగ్నోసిస్' (నిర్ధారణ) చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, నిబంధనలు మీరిన కేంద్రాలకు తక్షణ 'చికిత్స' ప్రారంభించింది. డీఎంహెచ్ఓ డాక్టర్ కె. రాహుల్ నాయకత్వంలో మంగళవారం దేవరకొండ లో నిర్వహించిన ఆకస్మిక





తనిఖీలు స్థానిక ప్రైవేట్ దందా చేస్తున్న వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి.

### రేడియేషన్ విషపూరితం... క్లినిక్‌లు సీజ్...!

?ఎక్స్‌రే, సీటీ స్కాన్ వంటి అత్యంత సున్నితమైన రేడియేషన్ పరీక్షలకు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం, (ఏఈఆర్‌బీ) నిబంధనల ప్రకారం క్వాలిఫైడ్ రేడియోలాజిస్టులే 'వైటల్ సిగ్నల్' (కీలకం). కానీ, దేవరకొండలోని 'శ్రీ బాలాజీ డిజిటల్ ఎక్స్‌రే అండ్ సీటీ స్కాన్ సెంటర్'లో ఎలాంటి అర్హత లేని అన్-క్వాలిఫైడ్ సిబ్బందితో పరీక్షలు చేయిస్తున్నట్లు గుర్తించారు. అవగాహన లేని సిబ్బంది ఇచ్చే ఓవర్ రేడియేషన్ డోసేజ్ వల్ల రోగుల శరీరంలో కణాలు దెబ్బతిని క్యాన్సర్ వంటి ప్రాణాంతక 'సైడ్ ఎఫెక్ట్స్' వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు, నూతన లైసెన్స్ గడువు ముగిసి (ఎక్స్‌పైరీ ) అయినప్పటికీ దర్జాగా సేవలు కొనసాగిస్తున్న 'శ్రీ దుర్గా స్కిన్ క్లినిక్ అండ్ డయాగ్నొస్టిక్ సెంటర్' అక్రమాలను గుర్తించి, ఈ రెండు కేంద్రాలకు తక్షణమే 'సర్జరీ' చేసి సీళ్లు వేసి డోస్ ఇచ్చారు.

### నిరంతర 'ట్రీట్‌మెంట్' అవసరం....

ప్రస్తుతం నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉనికిలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నొస్టిక్ కేంద్రాలకు కేవలం ఒక్కనాటి తనిఖీల మార్ఫిన్ డోస్ సరిపోదని, వీటికి 'దీర్ఘకాలిక ఆపరేషన్' అవసరమని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. అధికారులు అప్పుడప్పుడు వస్తూ 'స్టెతస్కోప్' పెట్టి చూసి వెళ్లడం కాకుండా, ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లలోని అక్రమాలను శాశ్వతంగా నయం చేసేందుకు నిరంతర తనిఖీల 'వైద్య చికిత్స' అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతి రిపోర్టుపై అర్హతగల డాక్టర్ సంతకం ఉందో లేదో పరిశీలన చేయాలని, అర్హత లేని పారామెడికల్ దందాను పూర్తిగా నయం చేయాలని కోరుతున్నారు.

### -పరిమితి దాటితే చర్యలు...

"ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించం. అనుమతుల కాలపరిమితి తీరిపోయినా ల్యాబ్‌లు నడిపినా, క్వాలిఫికేషన్ లేని సిబ్బందితో పరీక్షలు చేయించినా అది తీవ్రమైన నేరం. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని డిఎంహెచ్వో డాక్టర్ రాహుల్ హెచ్చరించారు. తనిఖీ సమయంలో మీడియాకు తెలిపారు. ల్యాబ్‌లు, ఆసుపత్రులపై నిరంతర క్షేత్రస్థాయి పరిశీలన కొనసాగుతుంది. క్రమబద్ధీకరించుకోని సంస్థల రిజిస్ట్రేషన్లను శాశ్వతంగా 'యాంప్యుటేషన్' (రద్దు) చేస్తామని హెచ్చరించారు. ?ఈ 'ఆపరేటివ్' దాడుల్లో డీఎంహెచ్ఓతో పాటు ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె. నాగేష్, ఆరోగ్య విద్యా విస్తరణాధికారి ఏ. అంజయ్య గౌడ్, సామాజిక ఆరోగ్య అధికారి కె. విజయ ప్రసాద్, సిబ్బంది కలీం, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులుగా బెజ్జం సాయి

అక్షరకలం నల్లగొండ



జిల్లాలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి సూచించారు. హైదరాబాద్ లోని లకిడికపూల్ తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో దామరచర్ల మండలం దిలావర్‌పూర్ గ్రామ సర్పంచ్ బెజ్జం సాయిను నల్లగొండ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు బెజ్జం సాయికి నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చింతలపూడి భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చాట్ల చిరంజీవిలను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా చింపుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని, సర్పంచులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు.నూతనంగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని సర్పంచుల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం సంఘం తరఫున సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లా నూతన అధ్యక్షుడు బెజ్జం సాయి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా తనను నియమించిన తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి కి, అలాగే తనపై విశ్వాసం ఉంచి మద్దతు తెలిపిన నల్లగొండ జిల్లా సర్పంచులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచుల హక్కులు, సంక్షేమం గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

# పంట నష్టం.. అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

అక్షరకలం దేవరకొండ



తీవ్రమైన పంట నష్టం, తీర్చలేని అప్పుల భారాన్ని తట్టుకోలేక ఓ రైతు బలవన్మరణానికి పాల్పడిన విషాద సంఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే..ముదిగొండ గ్రామానికి చెందిన రైతు తనకున్న కొద్దిపాటి పొలంతో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకొని ఈ ఏడాది పంట సాగు చేశారు. అందుకోసం విత్తనాలు, ఎరువులు, సేద్యపు ఖర్చుల నిమిత్తం రూ.లక్షల్లో అప్పులు చేశారు. అయితే, వాతావరణ వైపరీత్యాలు, తీవ్రమైన పంట నష్టం కారణంగా ఆశించిన దిగుబడి రాకపోవడంతో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక, అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి తట్టుకోలేక గత కొన్ని రోజులుగా సదరు రైతు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. ఈ క్రమంలో మనస్తాపం చెందిన ఆయన పొలం వద్దే కఠిన నిర్ణయం తీసుకుని ప్రాణాలు విడిచారు. కుటుంబానికి దిక్కుగా ఉన్న యజమాని ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. రైతు మృతిపై తోటి రైతులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి, బాధితుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# చిట్యాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

చిట్యాల, సెప్టెంబర్ 23 (అక్షర కలం):

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాలుగా ప్రభుత్వ అధినేతగా కొనసాగుతున్న సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బీజేవైఎం నాయకులు సిలువేరు నాగరాజు, కొండే కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం నల్గొండ జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సతీష్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలవడం అభినందనీయమన్నరు. ఈ కార్యక్రమంలో బీజేపీ చిట్యాల పట్టణ, మండల అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, పీక వెంకన్న ముదిరాజ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు మాస శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకుడు కన్నెబోయిన మహాలింగం యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కూరెళ్ల శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె వెంకన్న, జయరాపు



రామకృష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంజి గోవర్ధన్, సీనియర్ నాయకుడు కంచర్ల శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు

# నల్గొండలో వైభవంగా గణేష్ శోభాయాత్ర

## --పూజలు చేసి ప్రారంభించిన కలెక్టర్ చంద్ర శేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





నల్గొండ జిల్లాలో గణేష్ నిమజ్జనానికి, శోభాయాత్రకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ లోని ఒకటో నెంబర్ వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించి శోభ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ మేయర్ ఇతర ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు జిల్లాలో వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లా వ్యాప్తంగా సుమారు 6000 విగ్రహాలు ఉన్నాయని, గడచిన 5 రోజుల నుండి నిమజ్జన ప్రదేశాలకు వినాయక విగ్రహాలు వస్తున్నాయని, బుధవారం నుండి శుక్రవారం వరకు మరో 2000 విగ్రహాలు నిమజ్జనం జరిగే అవకాశం ఉందని తెలిపారు. శోభాయాత్రను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ప్రదేశాలలో ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని ,ముఖ్యంగా శాంతి కమిటీ, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అన్ని నిమజ్జన ప్రదేశాల వద్ద వైద్య బృందాలు, రెవెన్యూ, పోలీస్ తో పాటు ,ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేశామని, భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేయడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనంలో భాగంగా బుధవారం ఒక్కరోజే 2000 వినాయక విగ్రహాలు జిల్లాలోని 8 నిమజ్జన ప్రదేశాలలో నిమజ్జనం జరిపెందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. వినాయక శోభాయాత్రకు, విగ్రహాల నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, శోభయాత్ర శాంతియుత వాతావరణంలో కొనసాగేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, 14 మైలురాయి వద్ద నీళ్లు ఉన్నాయని, విగ్రహాల నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# తేమ లేకపోతేనే తగినంత ధర

## -- ధాన్యం మద్దతుపై ఆవిష్కృతమైన 'గోడ' పాఠం

## --రైతులు నాణ్యత కలిగిన ధాన్యాన్ని తీసుకురావాలి

## --అదనపు కలెక్టర్ శ్రీనివాస్

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ఖరీఫ్ ధాన్యం సేకరణలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ధాన్యం మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలపై రూపొందించిన గోడపత్రికను రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ బుధవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. 2026- 27 ఖరీఫ్ ధాన్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరలు ప్రకటించాయని, గ్రేడ్ ఏ రకానికి రూ. 2461 సాధారణ రకానికి రూ. 2441ల మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని, రైతులు పండించిన సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 బోనస్ ను ప్రకటించినట్లు ఆయన తెలిపారు. రైతులు పూర్తి నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను పొందవచ్చని, ఈ విషయాల పట్ల రైతులను చైతన్యం చేసే ఉద్దేశంతో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన గోడపత్రికలో అన్ని అంశాలను పొందుపరచడం జరిగిందని, సరైన గిట్టుబాటు ధర రావాలంటే రైతులు మంచి నాణ్యత కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తేమశాతం ఎక్కువగా ఉండకూడదని, దాన్యంలో తాలు, చెత్త,మట్టి పెల్లలు వంటివి ఉండరాదని, పంట కోసిన తర్వాత ధాన్యాన్ని తూర్పారబట్టి తీసుకురావాలని చెప్పారు.

జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, డిసిఓ మమత, డీఎస్ఓ వెంకటేష్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రాంపతి నాయక్, తదితరులు ఉన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# న్యాయవాదుల సంక్షేమాన్ని విస్మరించడం తగదు

## --నల్లగొండలో ఐలు ఆధ్వర్యంలో ధర్నా

**అక్షరకలం నల్గొండ**




?న్యాయ రంగానికి వెన్నుముకగా నిలిచే న్యాయవాదుల సంక్షేమం పట్ల ప్రభుత్వం తక్షణమే సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు ) డిమాండ్ చేసింది. న్యాయవాదుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఐలు పిలుపు మేరకు బుధవారం నల్లగొండ కోర్టు కాంప్లెక్స్ ఎదుట న్యాయవాదులు బృహత్తర ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలు జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య మాట్లాడుతూ, కేరళలోని ఎర్నాకుళంలో జరిగిన ఐలు జాతీయ కౌన్సిల్ సమావేశ నిర్ణయాల మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టు కాంప్లెక్స్‌ల వద్ద ఈ ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం ఎంతమాత్రం మంచి పరిణామం కాదని, తక్షణమే వారి డిమాండ్లను పరిష్కరించి ఆదుకోవాలని స్పష్టం చేశారు. రూ. 25 లక్షల పరిహారం, కేంద్ర న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం-2001ని సవరించి, న్యాయవాదుల మరణం లేదా పదవీ విరమణ సమయంలో అందించే లబ్ధిని రూ. 25 లక్షలకు పెంచాలి. దీనివల్ల వారి కుటుంబాలకు నిజమైన సామాజిక భద్రత చేకూరుతుంది. తీవ్ర అనారోగ్యానికి గురైన న్యాయవాదులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5 లక్షల ఉచిత వైద్య సహాయం అందించాలి. వృత్తి ప్రారంభంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే జూనియర్ న్యాయవాదులకు తొలి ఐదేళ్లపాటు నెలకు రూ. 10,000 చొప్పున స్టైపెండ్ మంజూరు చేసి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ. సతీష్ కుమార్, బి. అశోక్ కుమార్, సీనియర్ న్యాయవాదులు జి. వెంకటేశ్వర్లు, పి. శ్రీనివాస్ రెడ్డిలతో పాటు ఐలు జిల్లా నాయకులు పి. బ్రహ్మచారి, సత్తయ్య, యాదయ్య, వంశీకృష్ణ, నాగిరెడ్డి, దుర్గాప్రసాద్, సింగం శ్రీనివాస్, ఠాగూర్, లాలయ్య, జమీల్, మసీదున్, భీమగాని గణేష్, సంపత్ కుమార్, జి. కిషోర్ కుమార్, డి. నర్సాజి, పోలగోని శ్రీకాంత్, శివమణి, గిరి, పరమేష్, లెనిన్ బాబు, సిహెచ్. గోపాల్, భాస్కర్ రెడ్డి, కామేష్, అఫ్రోజ్, జలంధర్, లింగయ్య, పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి -- ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరకలం దేవరకొండ**

విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆకాంక్షించారు. వినాయక నిమజ్జన వేడుకల సందర్భంగా దేవరకొండ, కొండమల్లేపల్లి పట్టణాల్లోని పలు వినాయక మండపాలు, ఆలయాల్లో కొలువైన గణనాథులను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జనోత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పూజల్లో ఉంచిన లడ్డూలను వేలంలో దక్కించుకున్న భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో వినాయకుడిని దర్శించుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ తన చిన్ననాటి జ్ఞాపకాలను కమిటీ సభ్యులతో పంచుకున్నారు. విద్యార్థి దశలో ఇదే కాలనీలో వినాయక చవితి వేడుకలు నిర్వహించేవాళ్లమని అప్పటి మిత్రులు, ఉత్సవాల అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, దూదిపాల వేణుధర్ రెడ్డి, నాయకులు, కౌన్సిలర్లు, భక్తులు పాల్గొన్నారు.

# నిమజ్జన ప్రాంతాల్లో పూర్తి సౌకర్యాలు కల్పించాలి -- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**అక్షరకలం నల్లగొండ**



వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే చోట ప్రథమ చికిత్స సౌకర్యాలతో పాటు, అన్ని సౌకర్యాలు ఉండాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, పెదకాపర్తి చెరువు వద్ద వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రదేశాన్ని సందర్శించారు. విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు ఉపయోగించే క్రేన్లు, వాహనాలు, బ్యారికేడింగ్, పారిశుద్ధ్య సిబ్బంది ,గజ ఈతగాళ్ళు, బోట్లు, ప్రథమ చికిత్స కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రథమ చికిత్స కేంద్రంలో ఏర్పాటు చేసిన మందులను పరిశీలిస్తూ నిమజ్జనం సందర్భంగా అనుకోకుండా ప్రమాదాలు సంభవించినట్లయితే ప్రథమ చికిత్స నిర్వహించేందుకు బ్యాండేడ్ తోపాటు, అయోడిన్, ఇతర మందులు సిద్ధంగా ఉంచుకొవాలని సూచించారు. అలాగే విగ్రహాలను నిమజ్జనం చేసిన తర్వాత పత్రి, పూలు ఇతర చెత్తను చెరువులో వేయకుండా డస్ట్ బిన్ లో వేసే విధంగా అవగాహన కల్పించాలని, శానిటేషన్ సిబ్బంది తక్షణమే చెత్తను సేకరించి బయట వేయాలని చెప్పారు. విగ్రహాల నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇన్చార్జి తహసిల్దార్ విజయ్, తదితరులు ఉన్నారు.

# ప్రజారోగ్యాన్ని కాపాడాలి.. 100 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తేవాలి



**తుంగతుర్తి సెప్టెంబర్ 23 ( అక్షర కలం )**

తుంగతుర్తి ప్రాంతంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురుస్తున్న చిరుజల్లుల నేపథ్యంలో విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య కోరారు. ఈ మేరకు తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజును కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామాల్లో వైద్య సిబ్బందితో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, జ్వరాలతో బాధపడుతున్న ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని కోరారు.పారిశుద్ధ్య చర్యలు, దోమల నివారణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు.అనంతరం నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి పనులను బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం పరిశీలించింది. ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యం అందించాలనే ఉద్దేశంతో, అప్పటి ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్‌కుమార్ ప్రతిపాదనతో 100 పడకల ఆసుపత్రికి మంజూరు తీసుకువచ్చిందని తాటికొండ సీతయ్య పేర్కొన్నారు.ఆసుపత్రి పనుల పురోగతిపై స్థానిక ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు గోపగాని రమేష్, గోపగాని వెంకన్న, బొంకూరి మల్లేష్, ఉప్పుల నాగమల్లు, గుడిపాటి వీరయ్య, గడ్డం సోమేశ్, మల్లెపాక ముత్తయ్య, పాలడుగు జలంధర్, మల్లెపాక యాదగిరి, కొల్లూరి మహేందర్, లాకావత్ సోమన్న, దారావత్ హేమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక పర్యటన

### విద్యార్థులతో ముఖాముఖి.. సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి

### విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు

అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 : హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల, హాస్టల్‌లోని వసతులను పరిశీలించి విద్యార్థులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులను వేర్వేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు తెలిపిన సమస్యలను మంత్రి స్వయంగా నోట్ చేసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులతో కలిసి ప్రతిరోజూ సిబ్బందిలో ఒకరు భోజనం చేయాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేసి భోజనం, వసతులపై వారి అభిప్రాయాలను తీసుకోవాలని ఆదేశించారు. ఇకపై భోజనానికి సంబంధించి విద్యార్థుల నుంచి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాను హుస్నాబాద్ వచ్చినప్పుడు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తాననీ విద్యార్థుల సమస్యలను నేరుగా తెలుసుకుంటాననీ ,విద్యార్థులకు ఏ సమస్య ఉన్నా నాకు చెప్పే హక్కు ఉంది. నేను మీ గార్డియన్‌గా ఉంటాను అని మంత్రి విద్యార్థులతో అన్నారు. బాయ్స్ హాస్టల్‌లో బాత్రూమ్ తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వసతులు, మంచి ఆహారం, రవాణా సదుపాయాలు కల్పించడం తన బాధ్యత అని



తెలిపారు.విద్యార్థులు కోరుతున్న బస్సు, రవాణా సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల డిపాజిట్‌కు సంబంధించిన సమస్య లేదని స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు లైబ్రరీ సమస్యను పరిష్కరించాలని మంత్రి సూచించారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన స్పోర్ట్స్ కిట్లను అందిస్తామని మంత్రి తెలిపారు. సమీపంలోనే స్టేడియం ఉన్నందున విద్యార్థులు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల పోటీలు, ఇతర సహపాఠ్య కార్యక్రమాలు నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని మంత్రి సూచించారు. డ్రగ్స్, శాంతిభద్రతలపై పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్ వంటి దురలవాట్లు మన దగ్గరకు కూడా రానివ్వొద్దు. వ్యక్తిగత క్రమశిక్షణ ఎంతో అవసరం అని మంత్రి విద్యార్థులకు సూచించారు. కళాశాలలో ప్రతిభ కనబరిచే టాపర్లకు ల్యాప్‌టాప్‌లు అందిస్తామని మంత్రి ప్రకటించారు. సైకిళ్లు లేని విద్యార్థులకు సైకిళ్లు అందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యార్థులకు క్యాంపస్ సెలెక్షన్స్, ప్లేస్‌మెంట్స్ తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్లతో మోటివేషనల్ క్లాసులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని విద్యార్థులను ఉన్నత విద్య కోసం కళాశాలకు పంపించారని మంత్రి గుర్తు చేశారు.మీ ధ్యాస మొత్తం విద్యపై ఉండాలి. మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి. తల్లిదండ్రులకు, యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మంచి వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. మంచి ఆహారం, అకామిడేషన్, రవాణా కల్పించడం తన బాధ్యత అని, మంచి బోధన, స్టడీ ఫ్యాకల్టీని అందించడం అధ్యాపకుల బాధ్యత అని, మంచిగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం విద్యార్థుల బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. తాను కూడా విద్యార్థి దశలోనే ప్రజా జీవితంలోకి వచ్చానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.1987 లో డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్‌గా గెలిచి విద్యార్థి సంఘం నాయకుడిగా నా ప్రస్థానం ప్రారంభమైంది. అక్కడి నుంచి ప్రజా జీవితంలో కొనసాగుతూ ఈ స్థాయికి వచ్చాను. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అని మంత్రి అన్నారు.హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల, హాస్టల్ భవనాలకు ఏడాది కాలంలోనే శంకుస్థాపన చేసుకున్నామని, విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇటీవల జరిగిన సర్వేలను ప్రస్తావిస్తూ, ఉన్నత విద్య అభ్యసించిన కుటుంబాల్లో తదుపరి తరాలు కూడా విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. విద్య ద్వారానే విద్యార్థులు తమ జీవితాల్లో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, లక్ష్యంతో చదువుకుని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్, అధ్యాపకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కుంభం

**అక్షరకలం బిబినగర్**

బిబినగర్ మండలంలోని గూడూరు గ్రామంలో రెడ్డి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాన్ని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోలి నరేందర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వనం శ్రీశైలం, ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, యూత్ అసోసియేషన్ సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, వార్డు సభ్యులు రమేష్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి కష్టాలకు గత పాలకుల వైఫల్యమే కారణం

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**




నడిగడ్డ ప్రాంతంలో రైతులు నేటికీ సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారంటే గత ప్రభుత్వాల పాలనలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల వ్యవస్థ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందకపోవడమే కారణమని టీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి గొంగళ్ల రంజిత్ కుమార్ ఆరోపించారు. గద్వాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్నామని చెప్పుకుంటున్నప్పటికీ నడిగడ్డ రైతులు ఇప్పటికీ సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాలు సమృద్ధిగా ఉన్నప్పుడు కొంతవరకు నీరు అందుతున్నా, వర్షాలు తగ్గినప్పుడు సాగునీటి సమస్య తీవ్రంగా బయటపడుతోందని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో నెట్టెంపాడు పరిధిలోని రిజర్వాయర్లు, ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌ను పూర్తిస్థాయిలో ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న సమయంలోనే రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు.డీకే అరుణ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక బాధ్యతల్లో ఉన్న సమయంలో రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ఎందుకు పూర్తి చేయలేదని రంజిత్ కుమార్ ప్రశ్నించారు. అదేవిధంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అభివృద్ధి కోసం పార్టీ మారానని చెబుతున్నారని, నేడు రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నప్పుడు వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం ఎందుకు ఒత్తిడి చేయడం లేదని నిలదీశారు.ప్రస్తుత ప్రభుత్వం కూడా జూరాల ప్రాజెక్టును సందర్శించి అధికారులతో సమీక్షలు నిర్వహించడం వరకే పరిమితం కాకుండా, రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్లు, ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ పనులను గుర్తించి, వాటి పూర్తికి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బుచ్చిబాబు, ప్రేమరాజు, మల్దకల్, అడవి ఆంజనేయులు, రమేష్, సుదర్శన్, సుభాష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌కు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేల బృంధం కృతజ్ఞతలు

**జోగుళాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ఈరోజు బెంగుళూరులోని కర్ణాటక రాష్ట్ర సచివాలయంలో జూరాల ప్రాజెక్టుకు కృష్ణా జలాలను విడుదల చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ డీకే శివకుమార్ కి తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణ రావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి, మెగా రెడ్డి, జి మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతుల పంటలను కాపాడేందుకు కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో సహాయకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల సమన్వయంతో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు మరింత సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.



# కూడళ్ల సర్కిళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

## అవసరమైన మరమ్మతులు 24 గంటల్లో పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్



**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 23, అక్షర కలం:**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూడళ్లు, సర్కిళ్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగర సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన కళాకృతులు, ఫౌంటెన్లు, ఆకర్షణీయ బొమ్మలు, ఇతర అలంకరణల నిర్వహణ తీరును ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలు సర్కిళ్లలో నెలకొన్న సమస్యలు, కళాకృతులు, ఫౌంటెన్ల నిర్వహణ పరిస్థితులను పరిశీలించిన అదనపు కలెక్టర్.. ఎక్కడైనా మరమ్మతులు అవసరమైతే ఆలస్యం చేయకుండా వెంటనే చేపట్టాలని ఆదేశించారు. నగరానికి అందాన్ని తీసుకువచ్చే సర్కిళ్లు, కూడళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.

**మరమ్మతులకు 24 గంటల గడువు**

మున్సిపల్ కమిషనర్ తక్షణమే చర్యలు చేపట్టి అవసరమైన మరమ్మతులను 24 గంటల్లోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సర్కిళ్లలోని ఫౌంటెన్లు, కళాకృతులు, అలంకరణలు సక్రమంగా పనిచేసేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అదే విధంగా సర్కిళ్ల పరిసరాలను నిత్యం శుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తాచెదారం పేరుకుపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగరానికి వచ్చే ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ పరిధిలోని అన్ని కూడళ్లు, సర్కిళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. నగర సుందరీకరణ పనుల నిర్వహణలో నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

# చింతరేవులలో ఘనంగా పోషణ వారోత్సవాలు



**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

చింతరేవుల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ వారోత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేష్, ఉప సర్పంచ్ సత్యమ్మ, సెక్టార్ సూపర్‌వైజర్ అరుణ, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేష్ మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, విద్యాభ్యాసంపై ఆసక్తి పెంచారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, చైర్ పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గద్వాల నియోజకవర్గం గట్టు మండలం, తప్పెట్ల మోర్సు గ్రామానికి చెందిన బీసన్న గౌడ్ (35) నిన్న భారత్ మాలా హైవే పై ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ పోల్ ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న సరిత తిరుపతయ్య గారు వెంటనే ఆసుపత్రికి చేరుకుని మృతుని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, అన్ని విధాలుగా అండగా



ఉంటామని, ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట వెళ్లిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గొనుపాడు శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ నాయుడు ఆనంద్ గౌడ్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అధికారులు పనిచేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23:**



వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ ఇతర సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. జిల్లాలోని బెల్లంపల్లి మండలంలోని గణేష్ నిమజ్జన ప్రాంతాలను సందర్శించి భక్తులు, ప్రజలకు కల్పించిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో ఏర్పాటు చేసిన బారికేడింగ్, లైటింగ్, త్రాగునీరు, భద్రతా ఏర్పాట్లు, తదితర సౌకర్యాలను పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని, నిమజ్జన ప్రాంతాల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్త ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, విద్యా బోధన తీరు, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు సంబంధించి సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని, హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23:**

ఆయుర్వేదంతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన మెగా ఆయుర్వేద వైద్య శిబిరానికి హాజరై, శిబిరంలో అందిస్తున్న ఆయుర్వేద వైద్య సేవలు, వివిధ ఆయుర్వేద ఔషధాలను పరిశీలించి, వాటి వినియోగం, ప్రయోజనాల గురించి ఆయుర్వేద వైద్యులను అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేదం ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, ఆయుర్వేద వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. జీవనశైలి మార్పుల కారణంగా వచ్చే రక్తపోటు, మధుమేహం తదితర అసంక్రమణ వ్యాధుల నియంత్రణలో ఆరోగ్యకరమైన ఆహారం, క్రమబద్ధమైన జీవన విధానం, వ్యాయామం, యోగా, ధ్యానం వంటి అలవాట్ల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, జిల్లాలోని 12 ఆయుర్వేద ఆసుపత్రుల ద్వారా ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం శిబిరాన్ని సందర్శించి నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, అందిస్తున్న సేవల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యాంపుకు సంబంధించిన రికార్డులు, పత్రాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సదరం శిబిరానికి వచ్చిన సికిల్ సెల్, ఎనీమియా బాధితులు, వారి తల్లిదండ్రులకు కూడా ఆయుర్వేద వైద్యం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్, జిల్లా ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ నీరజ, జిల్లా ప్రోగ్రాం అధికారి రవీందర్ రాథోడ్, ఆయుష్ వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

## రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తుల శాఖ కమిషనర్ సురేంద్రమోహన్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23:**

ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు సరిపడా మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తుల శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా మార్కెటింగ్ అధికారులు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారులు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా నోడల్ శాస్త్రవేత్తలతో డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ, ప్రభుత్వం గుర్తించిన సన్న రకాల వరి ధాన్యం కొనుగోలు, బోనస్ చెల్లింపు, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ ఉత్పత్తుల శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ మాట్లాడుతూ, ప్రతి



కొనుగోలు కేంద్రానికి ఒక వ్యవసాయ పట్టభద్రుని గాని, డిప్లమా అభ్యర్థిని గాని గుర్తించి వారికి సన్నరకం వరి ధాన్యాలపై అవగాహన, శిక్షణ ఇప్పించి కొనుగోలు కేంద్రాలకు వాలంటీర్ గా నియమించాలని, వారికి నెలవారీగా గౌరవ భృతి చెల్లించి వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే ముందు అవసరమైన తూకం యంత్రాలు, గన్నీ సంచులు, టార్పాలిన్లు, ఇతర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలలో ఏర్పాటు చేయకుండా తగిన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. ధాన్యం సేకరణ, రవాణా, నిల్వ ప్రక్రియలలో ఎక్కడా జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించేలా వాహనాల ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన సూచనలు, శిక్షణ అందించాలని, రైతులకు ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం, కొనుగోలు విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, జిల్లాలో వానాకాలం 2026-27 సంబంధించి ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమర్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23:**

వినాయక నవరాత్రుల అనంతరం నిర్వహించే నిమర్జన కార్యక్రమాన్ని సామరస్యంతో, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుపుకోవాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెంలో నిమజ్జన ప్రాంతాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, ఎస్ఐ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. మండలంలోని ద్వారక గ్రామంలో కొనసాగుతున్న షెడ్యూల్డ్ తెగల బాలుర సంక్షేమ వసతి గృహం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, విద్యా బోధన, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహశీల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లతో కలిసి సందర్శించి భోజనశాల, అదనపు గదులు, వంటశాల, సామాగ్రి నిల్వ గది, వసతి సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ క్రమంలో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టాలని, అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న సదుపాయాల వివరాలను తెలుసుకున్నారు. గర్భిణులు సమయానుసారంగా అవసరమైన పరీక్షలు చేసుకొని సకాలంలో పౌష్టిక ఆహారం, మందులు తీసుకోవాలని, ప్రసవం ఆసుపత్రిలోని చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లలకు అందించవలసిన టీకాలను సకాలంలో అందించాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955